క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రామాపురం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం శ్రీ సాయి నర్సింగ్ హోం వైద్యులు మాధవి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి వైద్య నిపుణులు సురేష్ మాట్లాడుతూ 30 మందికి కంటి పరీక్షలు చేపట్టగా 30 మంది కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారికి ఐఓఎల్ మధురై కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ప్యాకో పద్ధతిలో లేజర్ ఆపరేషన్లు చేయబడునని, కంటిపొర, టేలియ జీయం తొలగింపు ఆపరేషన్ చేయనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే బంగారుపై రుణాలు

చిన్నమండెం : వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో తక్కువ వడ్డీకే బంగారుపై రుణాలు అందిస్తున్నట్లు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు అన్నారు. సోమవారం చిన్నమండెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో బంగారు రుణాల మంజూరులో పరపతి సంఘ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డితో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే, ఆప్కాబ్ చైర్మన్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్‌లు పాల్గొన్నారు. అవసరం ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చిట్వేలి : స్థానిక శ్రీ సాయివికాస్ హైస్కూల్‌లో సోమవారం శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు జరిగిన వైద్య శిబిరానికి 200 మంది రోగులు తరలివచ్చారు. వీరిలో వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 40 మందిని ఆపరేషన్ నిమిత్తం తిరుపతి రమాదేవి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. డాక్టర్ పవన్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం అన్ని వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్య మధ్యాహ్నం వైద్యులకు, రోగులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాజీ భాస్కర్, వైద్య బృందం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలపై వెంటనే స్పందించండి

పెనగలూరు : స్పందన అర్జీలపై వెంటనే స్పందించాలని డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ అన్నారు. సోమవారం సాయంత్రం రెవెన్యూ సిబ్బందితో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనపై వచ్చిన అర్జీలను ఆలస్యం లేకుండా పరిష్కరించే దిశగా సర్వే చేయాలన్నారు. సర్వే కోసం ఎవరైనా దరఖాస్తులు చేసుకుంటే పొలాల వద్దకు వెళ్లి ఆ సమస్యను పరిష్కరించి సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా ఓటర్లపై, వచ్చిన ఫిర్యాదులపై వెంటనే వారి ఇంటివద్దకు వెళ్లి సర్వే చేయాలన్నారు. ఇప్పటికే కొంతమంది ఓటర్లపై నాయకులు ఫిర్యాదు చేశారని, అలాంటి ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని వారు తెలియజేశారు. పలు అంశాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయండి

రాయచోటి అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆటోడ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బజాజ్ ఆటో షోరూం వద్ద ఆటోడ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ఆటోడ్రైవర్లు చేపడుతున్న ఆందోళనలపై పాలకులు పోలీసులచే ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆటోడ్రైవర్లు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. జీఓ నం. 21, 31లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఆటోలపై పెండింగ్‌లో ఉన్న పోలీస్ ఈ–చలానాలను వెంటనే రద్దుచేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 18న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహింప తలపెట్టిన ఆందోళనను ఆటో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నేత పుల్లయ్య, ఆటోడ్రైవర్లు కమాల్, ఆంజనేయులు, సద్దాం హుస్సేన్, ఖాజాపీర్, సుబ్బారెడ్డి, రెడ్డెయ్య, అహమ్మద్‌ఖాన్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

మదనపల్లె సిటీ : స్థానిక నిమ్మనపల్లె రోడ్డులోని వశిష్ట స్కూల్‌లో సోమవారం అన్నమయ్య జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వివరాలకు రాష్ట్ర పరిశీలకుడు పరశురాముడు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా నీరుగట్టి వెంకటరమణారెడ్డి, కార్యదర్శిగా గౌతమి, గౌరవ అధ్యక్షులుగా సాయిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాగర్, రెడ్డిశ్రీనివాస్, కోశాధికారిగా సురేష్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా సయ్యద్‌బాషా, నాగేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా పవన్‌కుమార్, మురళి, ఉమ, భారతి, లీగల్ అడ్వయిజర్‌గా బయ్యారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరేష్‌బాబు తదితరులను ఎన్నుకున్నారు.

దేవీ దర్శనం.. పాప హరణం


సిద్దవటం: గాయత్రీదేవి అలంకరణలో శ్రీ దుర్గాదేవి


చిట్వేలి: అమ్మవారిశాలలో బిల్వ వృక్ష నివాసిని అలంకారంలో అమ్మవారు


సంబేపల్లె: గాయత్రీదేవి అలంకారంలో దేవరరాయి నల్లగంగమ్మ


రాజంపేట: నందలూరులో పార్వతి దేవి అలంకారంలో వాసవీమాత

శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.
సోమవారం రెండో రోజు ఆలయాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.
అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాల బాట పట్టారు.
దీంతో ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది.
ఆలయ కమిటీలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.
వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాదాలను అందించారు.
పలు ఆలయాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

– సాక్షి, నెట్‌వర్క్


ఒంటిమిట్ట: రాజరాజేశ్వరి దేవి అలంకారంలో..


రాయచోటి టౌన్: అన్నపూర్ణ దేవి రూపంలో కన్యకా పరమేశ్వరి



రైల్వేకోడూరు: జగన్మోహిని అలంకారంలో..


రాయచోటి టౌన్: గాయత్రి దేవిగా భద్రకాళి


రాజంపేట టౌన్: బిల్వవృక్ష నివాసినిగా వాసవీమాత


రామాపురం: శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి


రాజంపేట టౌన్: కామాక్షి దేవిగా వీరచౌడేశ్వరి దేవి


పెనగలూరు: ప్రత్యేక అలంకారంలో కామాక్షిదేవి


రాయచోటి టౌన్: పార్వతీ దేవి రూపంలో చౌడేశ్వరి దేవి


రాయచోటి టౌన్: గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న పార్వతి దేవి

మండలాభివృద్ధికి అన్ని విధాల కృషి

ఓబులవారిపల్లె : మండలంలో తాగునీరు, మౌలిక సదుపాయాలు, పక్కా రోడ్లు అన్ని విధాల అభివృద్ధి పరిచామని ఏపీటీడీసీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా నూతన బోర్లు, మోటార్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చూశామన్నారు. అంతేకాకుండా మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో కోట్లాది రూపాయలు వ్యయంతో పక్కా రోడ్లు నిర్మించి అభివృద్ధి పనులు చేశామన్నారు. అన్నిశాఖల అధికారులు గ్రామాలలో సమస్యలు లేకుండా పనులు చేయించాలని కోరారు. అనంతరం ఏపీఎం ఆర్ముగం వెలుగు డ్వామా ద్వారా ప్రభుత్వం అందించే సేవలు గురించి వివరించారు. అదే విధంగా ఏఓ మల్లిక వ్యవసాయం


మాట్లాడుతున్న వత్తలూరు సాయికిషోర్ రెడ్డి

, పంచాయతీరాజ్ డీఈ బాలనరసింహులు తమ తమ శాఖల నివేదికలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసయ్య, ఎంపీడీఓ విజయారావు, వైస్ ఎంపీపీలు గూడూరు గౌరీశంకర్ రాజు, కొమ్మూరు సుమిత్ర, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, గద్దె సిద్దమ్మ, నరేంద్ర, సుబ్బలక్షుమ్మ, ఎంపీటీసీలు పైడి గిరినాయుడు మోహన్ రాజు, దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

తిరుమలరాజుపేట దళితులకు ఇళ్ల స్థలాలివ్వాలి

రాయచోటి అర్బన్ : పెనగలూరు మండలం సిద్దవరం పంచాయతీ తిరుమలరాజుపేట దళితులకు వెంటనే ఇంటిస్థలాలు మంజూరు చేయాలని బీకేఎయూ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పండుగోల మణి, తోపు క్రిష్ణప్పలు డిమాండ చేశారు. ఇంటి స్థలాల మంజూరు డిమాండ్‌తో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎయూ) ఆధ్వర్యంలో తిరుమలరాజుపేట దళితులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబరు –407లో 20 ఎకరాలకు పైగా బంజరు భూమి ఉందని, ఆ భూమిని తమకు ఇంటి పట్టాలుగా ఇవ్వాలని తిరుమలరాజుపేటకు చెందిన 150 కుటుంబాల దళితులకు ఇవ్వాలంటూ ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పంచాయతీలోని వందలాది ఎకరాల బంజరు భూములను ఉన్నతకులాల వారు అక్రమించుకున్నా రెవెన్యూ అధికారులు నోరుమెదపడం లేదన్నారు. అదే పేదలు ఇంటిస్థలం అడిగితే మాత్రం వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణకు గురైన బంజరు భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. తిరుమలరాజుపేట దళితులకు 8వ తేదీలోపు పట్టాలు ఇవ్వకపోతే దళితులతో కలసి రాజంపేట ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపడతామంటూ వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బీకేఎంయూ నేతలు, తిరుమలరాజుపేట దళితులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

లక్కిరెడ్డిపల్లె : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీడీపీఓ పద్మావతి పేర్కొన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పురస్కరించుకొని స్థానిక పెట్రోల్ బంకు వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని, చుట్టు పక్కల పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ముందు నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. బయట తిరిగి ఇంటికి వచ్చిన తరువాత స్నానం చేయాలన్నారు. పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం


పిల్లలతో చేతులు శుభ్రం చేయించిన దృశ్యం

అవుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హైమావతి, తులసమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు సుకుమారి, రేష్మ, షబానా తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహితంగా తీర్చిదిద్దుదాం

పెనగలూరు : బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి డ్వాక్రా సంఘం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అజయ్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడంలో అధికారుల తోపాటు ప్రజలు తమవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు తెలియకుండా బాల్య వివాహాలు ఎక్కడా జరగవన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే పోలీసులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సమాచారం ఇస్తే వారి పేర్లను బయటకు రాకుండా బాల్య వివాహాలు అరికట్టవచ్చన్నారు. బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ శ్రీధర్ రావు, ఏరియా కో–ఆర్డినేటర్ నిరంజన్, ఎస్ఐ సుబ్బారెడ్డి, ఏపీఓ మురళి, పీఆర్ఏఈ గంగులయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణ, సీసీలు ఆనంద్, సుబ్రమణ్యం, డ్వాక్రా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తహసీల్దార్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెలుగు కార్యాలయంలో 'బాల్య వివాహాలు రహిత భారతదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయారావు మాట్లాడుతూ చట్టరీత్యా బాల్య వివాహాలు నేరమన్నారు. కావున గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, బాలల భద్రతే దేశ భద్రత అని


పెనగలూరు: ర్యాలీలో పాల్గొన్న కొండూరు అజయ్ రెడ్డి

తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన వయస్సులోనే వివాహాలు జరిపించాలని సూచించారు. బాల్య వివాహాలు ద్వారా మాతాశిశు మరణాలు, అధిక ప్రాణ నష్టం జరుగుతున్నాయన్నారు. ఇటువంటి వాటిని అరికట్టాలని వారన్నారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏపీఎం ఆర్ముగం, పంచాయతీ కార్యదర్శులు భారతి, బాలసుబ్రమణ్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనుసూయమ్మ, పార్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె : గ్రామాలలో మైనర్ బాలికలను చదివించకుండా వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. మండల సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మంగ పిల్లలకు 21 సంవత్సరాలు పూర్తి అయిన వరకు వివాహాలు చేయరాదని, అలా చేస్తే చట్టరీత్యా నేరమని వారన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించాలన్నారు. బాల్య వివాహాలపై గ్రామాలలో మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, వెలుగు సీసీలు చంద్రమోహన్ రెడ్డి, రెడ్డిబాబు, రాజన్న, బాల గురవయ్య, శ్రీనివాసులు, వివోఏలు, అంగన్ వాడీ కార్యకర్తలు, మండల సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : బాల్యవివాహాల నిర్మూలనపై తహసీల్దారు రామ్మోహన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం తహసీల్దారు కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ రోడ్డు, టోల్‌గేట్ వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్, వెలుగు, ఎంపీడీఓ, ఎస్‌హెచ్ఓ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామాపురం : బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలిద్దామని వెలుగు సీసీ, వెలుగు ఏపీఎం యువసేన అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థల సౌజన్యంతో వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలతో ర్యాలీ చేపట్టారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాలల భద్రతే దేశ భద్రత అన్నారు. చిన్న వయస్సులో వివాహాలు చేసుకుంటే అనారోగ్యాలకు గురవుతారని, వివాహాలు జరిపిన వారు చట్టరీత్యా నేరస్తులు అవుతారన్నారు. ర్యాలీలో వెలుగు సీసీలు నాగభూషణ్ రెడ్డి, ఆదినారాయణ, ప్రసాద్, నరసింహులు, నాగరాజు, యానిమేటర్లు, విజయ్, వరలక్ష్మి, శంకర్‌నాయక్, వెంకటసుబయ్య, సుబ్బరామయ్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పేదల సంపూర్ణ ఆరోగ్యమే సీఎం ధ్యేయం

రాజంపేట టౌన్ : పేదలు సైతం సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రోగులనుద్దేశించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఓ బృహత్తరమైన కార్యక్రమమని, అందువల్ల పేద, మధ్య తరగతి ప్రజలు విధిగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యాల మౌనిక, సనిశెట్టి నవీన్‌కుమార్, ఎస్సీ సెల్ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ సత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : పేద ప్రజలకు ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార భరోసా కల్పించడం జరుగుతుందని ఎంపీడీఓ విజయారావు పేర్కొన్నారు. మంగళవారం మంగంపేట సచివాలయం ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం గ్రామాలలోనే అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని తీసుకొచ్చిందన్నారు. పల్లె ప్రజలు సురక్ష సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మినుగు సుధాకర్ ఎంపీటీసీ హరిబాబు, సచివాలయల కన్వీనర్ అమర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్ మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : పేద ప్రజలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని ఎంపీడీఓ నరసింహులు పేర్కొన్నారు. సోమవారం మోటకట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ


ఓబులవారిపల్లె: వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలు


రాజంపేట టౌన్: వైద్య చికిత్స అందిస్తున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలోని ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు అమరనాథరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వి.వెంకటరమణారెడ్డి, సర్పంచ్ మోహన్, అశోక్, రమణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, స్నేహలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిట్లూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరంచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటరమణ, వైద్యాధికారి విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, ఎంపీడీఓ హైదర్ వలి, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు.

సోమవారం మండల పరిధిలోని టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని, అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని, వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన మందులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన, సయ్యద్ అమీర్, లక్ష్మీనరసయ్య, షావలి, మంచా మురహరి, పెంచలయ్య పాల్గొన్నారు.

పుల్లంపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి అన్నారు. సోమవారం తిప్పాయిపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామనాథం, సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ సానే శేఖర్, తహసీల్దార్ నరసింహకుమార్, ఎంపీడీఓ రఘురాం, ఏఎస్ఐ సుబ్బరాయుడు, ఈఓపీఆర్‌డీ ప్రకాశం, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

గాలివీడు : అరవీడు గ్రామం చిన్నమాలపల్లెకు చెందిన నగిరిమడుగు అప్పళ్లపై దాడి చేసిన ఆంజనేయులు, ఇతనిభార్య అంజనమ్మలను వెంటనే అరెస్టు చేయాలని పౌరహక్కుల సంఘం నాయకుడు రవిశంకర్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సుధీర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. అణగారిన వర్గానికి చెందిన అప్పళ్ళపై ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిని అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. న్యాయం జరగకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

మండల సమస్యలను పరిష్కరించండి

సంబేపల్లె : మండల పరిధిలోని గుట్టపల్లెలో ఎంపీ మిథున్ రెడ్డి, రాయచోటి, మదనపల్లె ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాషాలకు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డిలు ఘనస్వాగతం పలికారు. సంబేపల్లె మండల సమస్యలపై సోమవారం గుట్టపల్లెలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలకు విన్నవించారు.

మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డి వెంకటరమణా రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పాత్తూరి రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ పాల


ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలకు సమస్యలను విన్నవిస్తున్న చిదంబర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి

వెంకటరమణ నాయుడు, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ వివరాలు

రాయచోటి అర్బన్ : రాయచోటి రూరల్ మండలం మాధవరం గ్రామం టమటంవారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యండపల్లె పీహెచ్‌సీ వైద్య ఉద్యోగులు వై.విశ్వనాథ రెడ్డి, షహనాజ్, శ్రీవిద్య, గీతాంజలిలు తెలిపారు. టమటంవారిపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు శిబిరం నిర్వహింపబడుతుందన్నారు. శిబిరానికి విచ్చేసే రోగులకు 7 రకాల ఉచిత పరీక్షలు, 165 రకాల మందులను ఉచితంగా అందజేస్తామన్నారు. వైద్య శిబిరంలో స్పెషలిస్టు డాక్టర్లు, కంటి వైద్యనిపుణులు పాల్గొంటారన్నారు. మాధవరం–2 సచివాలయం పరిధిలోని గ్రామాల ప్రజలంతా శిబిరానికి హాజరై వైద్య సేవలను వినియోగించుకోవాలంటూ కోరారు.

నేడు నల్లపరెడ్డిపల్లిలో..

పెనగలూరు : మండలంలోని నల్లపరెడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనుందని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. కావున పంచాయతీలోని ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమానికి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు రానున్నట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

సామాజిక సేవలు అభినందనీయం

రాయచోటి టౌన్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని మాసాపేటలోని రాజీవ్ స్వగృహలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రా రెడ్డి, ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ బయారెడ్డి, వృక్షరక్షణ సమితి అధ్యక్షుడు ఎస్. తులసీశ్వరరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ పోలు వెంకట సుబ్బారెడ్డి దాతృత్వంతో ఫ్రీజర్ బాక్స్‌ను మానవత సంస్థకు వితరణ చేశారు.

రాజీవ్ స్వగృహ అభివృద్ధి పనులపై చర్చించిన ఎమ్మెల్యే

రాజీవ్ స్వగృహలో అభివృద్ధి పనులపై గృహ యజమానులతో చర్చించారు. చిన్న పిల్లల కోసం పార్క్, వాకింగ్ ట్రాక్ వంటి పనుల కోసం నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో వండాడి వెంకటేశ్వర్లు, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, హబీబుల్లా ఖాన్, బేపారీ మహమ్మద్ ఖాన్, దిన్నెపాడు రవిరాజు తదితరులు పాల్గొన్నారు.